మహా శివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 13 :మహా శివరాత్రి సందర్భంగా నిర్మల్ డిపో పరిధిలోని ప్రముఖ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. గురువారం నిర్మల్ డిపో కార్యాలయంలో కంట్రోలర్లతో సమావేశం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా రద్దీకి అనుగుణంగా అన్ని పుణ్య క్షేత్రాలకు అవసరమైన బస్సులు నడుపాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, నవీన్ పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికే పీఎం జన్‌మన్

ఉట్నూర్, ఫిబ్రవరి 13: గిరిజనులు అన్ని రకాలుగా అభివృద్ధి చెందేందుకు ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం జన్‌మన్ యోజన) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం ఐటీడీఏ పీవో కలిసి ఉట్నూర్‌లోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం పీవీటీజీలను గుర్తించి మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడనుందన్నారు. కావున నివేదికలు పంపాలన్నారు. సమావేశంలో సబ్ కలెక్టర్ రాహుల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పదో తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నార్నూర్, ఫిబ్రవరి 13 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో పదో తరగతి ఇంటర్నల్ మార్కులను గురువారం అధికారి రవి ప్రసాద్‌తో పాటు పరిశీలన బృందం సభ్యులు పరిశీలించారు. వారి వెంట ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, పీడీ విశ్వనాథ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నీటి శుద్ధీకరణ ప్లాంట్, గ్రంథాలయం ప్రారంభం

ఎదులాపురం, ఫిబ్రవరి 13 : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్ గూడ ప్రాథమిక పాఠశాలలో బాల వికాస్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ ప్లాంట్, గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, ప్రధానోపాధ్యాయులు తురాటి గంగన్న, ఎంఈవో నర్సయ్య, సుజిత్ ఖాన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE AT HUZURABAD
O.P.NO. 95 OF 2024
Between:-
Kalakuntla Madhusudhan, S/o. Vidyasagar Rao, Aged about 40 years, Occ: Private Employee, R/o. H.No. 3-33/1, Yeradapalle village of Shankarapatnam Mandal of Karimnagar district. ...Petitioner/Husband
AND
Kalakuntla @ Nune Deeparani, W/o. Kalakuntla Madhusudhan, D/o. Nune Narsing Rao, Aged about 27 years, Occ: Housewife, R/o. H.No.3-33/1, Yeradapalle village of Shankarapatnam Mandal of Karimnagar district. Presently residing at her Parents house H.NO. 5-76, Gosampalli and Patha Yellapur Village of Khanapur Mandal of Nirmal District, PIN 504203. .... Respondent/Wife
To,
Kalakuntla @ Nune Deeparani, W/o. Kalakuntla Madhusudhan, D/o. Nune Narsing Rao, aged about 27 years, Occ: Housewife, R/o Presently residing at her Parents house H.NO.5-76, Gosampalli and Patha Yellapur Village of Khanapur Mandal of Nirmal District, PIN 504203.
Whereas above named Petitioner filed an Original Petition (O.P) against Respondent for Divorce and you are hereby required to appear in this court on 10-03-2025 at 10:30 am either in person or by pleader duly instructed and able to answers all the material allegations relating to above proceeding also taken once that in default of your appearance on the above said date the issues will be settled and the O.P heard and determined in your absence you shall also bring with or send by your pleader any documents which the Petitioner desire to inspect and documents on which you intend to delay in support of your defense and to require to file your counter.
BY THE ORDER OF THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT IN O.P 95 OF 2024 GIVEN THIS PUBLIC NOTICE TO COMPLIED WITH COURT ORDER.
Sd/- **GUDEPU VAMSHIKRISHNA (GVK)**
Advocate -Huzurabad

నమస్తే తెలంగాణ CLASSIFIED

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, జనిపాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కేసీఆర్ పాలనలో ఆలయాలు నిర్మాణం

ఎదులాపురం: ఆలయాల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, ఫిబ్రవరి 13 : భక్తిమార్గాన్ని పెంచాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అనేక ఆలయాలు నిర్మించారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి జోగు రామన్న అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని శంకర్‌గుట్టలో చేపడుతున్న బీరప్ప, మహంకాళి ఆలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ముందుగా ఆలయంలో పూజలు చేశారు.ఈ సందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో నిధులు మంజూరు కాగా పనులు కొన సాగుతున్నాయన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మించి బీజేపీ వారు ఎన్నికల సమయంలో రాములోరి ఆక్షింతలను ఇండ్లకు పంపిణీ చేశారన్నారు. కానీ మేము రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో వందల కోట్లతో ఆలయాలను నిర్మించిన ఎన్నడూ అక్షింతలు ఇవ్వలేదన్నారు. దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడిగారన్నారు. ప్రజలను దేవుని పేరుతో బీజేపీ మోసం చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన పాయల శంకర్ ఏ ఆలయం నిర్మించారాని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు అజయ్, ప్రహ్లాద్, గోవర్ధన్, పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే నిధులు శూన్యం

జైనథ్, ఫిబ్రవరి 13: బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ఢిల్లీ నుంచి ఆదిలాబాద్‌లో ఆలయాల నిర్మాణాలకు ఎందుకు నిధులు ఇవ్వలేకపోతున్నారని మాజీమంత్రి జోగు రామన్న ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని అర్లి, కంట, అకోలి, కోరట, గూడ గ్రామాల్లోని హనుమాన్, రామ, పోచమ్మ, మైసమ్మ ఇలా ప్రతి మందిరాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోనే నేటికి ఆలయాల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల కొరతతో నిలిచిపోయిన ఆలయాల నిర్మాణాలను పూర్తి చేసే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. మండలంలో సదల్‌పూర్ భైరవదేవ్ చైనా లక్ష్మీనారాయణ స్వామి, ప్రతి గ్రామాల్లో ఆలయాల అభివృద్ధిని చేపట్టామన్నారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్, నారాయణ, గండ్రత్ రమేశ్, భోజన్న, గంగయ్య, సతీశ్, , రమణ, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాముఖ్యత పెంచాలి

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి13: విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాముఖ్యత పెంచాలని ఎస్పీ జానకీషర్మిల అన్నారు. నిర్మల్ పోలీస్ కార్యాలయంలో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు విసిబుల్ పోలిసింగ్‌కు ప్రాధాన్యత పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ, వార్డు సందర్శనలు పెరగాలన్నారు. స్థానికంగా ఉండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. శాంతిభద్రతలు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలన్నారు. రౌడిషీటర్లు, హిస్టరీ షీటర్లపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇటీవల పెరుగుతున్న అక్రమ గంజాయి రవాణా, వాడకాన్ని అరికట్టాలన్నారు. కోర్టు డేటా, మెరుగైన సేవలందించేందుకు కంప్యూటర్లు, వెబ్ కెమెరాలు పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఉపేంద్రరెడ్డి, అవినాశ్‌కుమార్, ఏఎస్పీలు రాజేశ్ మీనా, ఇన్‌స్పెక్టర్లు, గోపీనాథ్, ప్రేమ్‌కుమార్, మల్లేశ్, ఎస్ఐలు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

ముథోల్, ఫిబ్రవరి 13 : నిర్మల్ జిల్లా ముథోల్‌లోని భట్టిగల్లిలో ఇంటి నిర్మాణానికై తవ్వకాలు జరపగా వెండి నాణెలు బయట పడ్డాయి. గురువారం ఆర్డీవో కోమల్ రెడ్డి, పురావస్తు శాఖాధికారి సాగర్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి వివరాలను స్థల యజమాని లూటే రమేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ వెండి నాణెలు మొగలు కాలం నాటివని తెలిపారు. దీనిపై పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని పేర్కొన్నారు. వారి వెంట తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ నారాయణ పటేల్ ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

పూలజీబాబా ఆలయవార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 13: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని కోల్హారి గ్రామంలో పూలాజీబాబా ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని పేర్కొన్నారు. అతి త్వరలోనే ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్డు నిర్మించేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారాం, నాయకులు చిల్కూరి భూమయ్య, యువజన సంఘం అధ్యక్షుడు శేఖర్, పాండురంగ్, దీసి రమణ, పర్స సాయన్న, శరత్, లక్ష్మణ్, అరుణ్, రియాజ్, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, ఫిబ్రవరి 13 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన మెరుగు జనార్దన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను గురువారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

ఎదులాపురం, ఫిబ్రవరి 13 : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు, లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆదిలాబాద్ రూరల్ మండల ప్రత్యేకాధికారి పద్మభూషన్ రాజు అన్నారు. గురువారం ఆదిలాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి ప్రజాఫిర్యాదుల బహిరంగ విచారణ వేదిక నిర్వహించారు. కేంద్రానికి వచ్చిన సంబంధిత అర్జీదారులను పిలిపించి వారి సమక్షంలోని విచారణ చేపట్టారు. ఒక్కో అర్జీదారు తమ సమస్యను వివరించగా సంబంధిత అధికారిచేత అప్పటికప్పుడు సమాధానాలు చెప్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బోథ్, ఫిబ్రవరి 13 : బోథ్‌లో పైలెట్ ప్రాజెక్ట్ ప్రజావాణి, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 169 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 91 మంది బహిరంగ విచారణ వేదికకు హాజరయ్యారు. వీటిలో సాధ్యమైన వాటిని అధికారులు పరిష్కరించారు. మిగతా వాటి వివరాలను దరఖాస్తుదారులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఎంపీవో అతుల్ కుమార్, డీటీ సూరజ్, హెల్త్ సూపర్‌వైజర్ దేవీదాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భీంపూర్, ఫిబ్రవరి 13 : భీంపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పైలెట్ ప్రజావాణి, ప్రజా ఫిర్యాదుల బహిరంగ విచారణ వేదిక నిర్వహించారు. 57 దరఖాస్తులు అందగా అందులో 31 మంది బాధితులు హాజరయ్యారు. రేషన్‌కార్డు, గ్యాస్ సబ్సిడీ, పింఛన్‌పై ఫిర్యాదులను నివృత్తి చేశారు. అలాగే ఆరు గ్యారెంటీల పథకాలు పక్కాగా అమలు చేయాలని ఈ విషయం ప్రభుత్వానికి నివేదించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు నితిన్, అఫ్రోజ్ , స్వామి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కిషన్, తహసీల్దార్ నలంద ప్రియా, ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి, డీటీ హరిదాస్, ఆర్ఐ రాందాస్ పాల్గొన్నారు.

కుష్ఠు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

ఎదులాపురం, ఫిబ్రవరి 13 : ప్రతి ఒక్కరూ కుష్ఠు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా కుష్ఠు నివారణ అధికారి గజానన్ పిలుపునిచ్చారు. గురువారం స్పర్శ్ కుష్ఠు నివారణ పక్షోత్సవాల ముగింపు సందర్భంగా ఆదిలాబాద్‌లోని తాటిగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కుష్ఠు లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్స గురించి తెలియజేశారు. అనంతరం కుష్ఠు నివారణకు పాటుపడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే ఎలాంటి వైకల్యం కలగదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారులు వామన్‌రావ్, రమేశ్, ఎంఎల్‌హెచ్‌పీ అశ్విని, సీవో రణిత, పాఠశాల హెచ్ఎం తిరుపతిరెడ్డి, ఏఎన్ఎం రమాదేవి, ఆశకార్యకర్త అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చోడ, ఫిబ్రవరి 13: ప్రజలు కుష్ఠు వ్యాధిపై అపోహలు వీడాలని జిల్లా కుష్ఠు నివారణ విభాగం వైద్యుడు సాగర్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని టీజీ టీడబ్ల్యూయూఆర్‌జేసీ బాలురలో స్పర్శ్ లెప్రసీ అవగాహన కాంపెయిన్‌లో భాగంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోవర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాస్ , ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బైంసా మార్కెట్ కమిటీ నిధుల మళ్లింపు

భైంసా, ఫిబ్రవరి 13 : నిర్మల్ జిల్లా భైంసా మార్కెట్ కమిటీ నిధుల మళ్లింపు ప్రతిసారి కొనసాగుతుంది. గతంలో సిద్ధిపేట మార్కెట్‌కు నిధులు మళ్లించగా తాజాగా హైదరాబాద్‌లోని కోహెడ మార్కెట్‌కు రూ. 8 కోట్ల నిధులను మళ్లిస్తూ ఇటీవల ఆదేశాలు రావడంతో ఆ మేరకు నిధుల మళ్లింపు జరిగిందని తెలుస్తుంది. ఈ విషయమై భైంసా మార్కెట్ కమిటీ కార్యదర్శి పురియని నమస్తే తెలంగాణ సంప్రదించగా వాస్తవమేనని చెప్పారు. అయితే రాష్ట్రంలోని పలు మార్కెట్ కమిటీలతో పాటు భైంసా మార్కెట్ కమిటీ నిధులు సైతం మళ్లించాలని ఉత్తర్వులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

మొక్కజొన్న పంట ధ్వంసం

కుంటాల, ఫిబ్రవరి 13 : నిర్మల్ జిల్లా కుంటాల శివారులోని జక్కుల ముత్యంకు చెందిన మొక్కజొన్న పంట బుధవారం అర్ధరాత్రి అడవి పందులు ధ్వంసం చేశాయి. రూ. 50 వేల వరకు నష్టం జరిగినట్లు రైతు వాపోయాడు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందజేయాలని బాధిత రైతు కోరుతున్నాడు.

ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

సోన్, ఫిబ్రవరి 13: నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని గంజాల్ గ్రామానికి చెందిన పుప్పల లింగయ్య(42) మద్యం మత్తులో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... లింగయ్య మద్యానికి బానిసై ఎటువంటి పని చేయకుండా ఉండేవాడు. బుధవారం రాత్రి మద్యం మత్తులో ఇంటి బయట గల రేకుల షెడ్డులో పడుకుంటానని కుటుంబ సభ్యులకు చెప్పి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

సోన్, ఫిబ్రవరి 13: నిర్మల్ మండలంలోని మేడిపల్లి గ్రామ శివారులో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను నిర్మల్ రూరల్ ఆర్ఐ మోహన్ పట్టుకున్నాడు. మేడిపెల్లి గ్రామం నుంచి నిర్మల్‌కు తీసుకొస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని నిర్మల్ రూరల్ పోలీసులకు అప్పగించినట్లు ఆయన వివరించారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి13: నిర్మల్‌లోని బస్టాండ్ సమీపంలోని మతిన్ మొబైల్ షాపులో షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం జరిగింది. వివరాలకు వెళ్లితే.. మొబైల్ షాప్‌లో బుధవారం అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు. రూ.లక్ష 60 వేల వరకు ఆస్థినష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

బెల్ట్‌షాపు నిర్వాహకుడిపై కేసు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 13: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మిలింద్‌గనగర్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుపై గురువారం పోలీసులు దాడి చేశారు. రూ.5,628 విలువైన మద్యంను స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న జైస్వాల్ పవన్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు.

శనగ పంట దగ్ధం

కుభీర్, ఫిబ్రవరి 13 : నిర్మల్ జిల్లా కుభీర్‌లో ఆకం భోజన్నకు చెందిన చేనులో బుధవారం అర్ధరాత్రి కోతకోసి కుప్ప వేసిన శనగ పంట దగ్ధమైంది. ఆయన గురువారం కుభీర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.60వేల నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న భూక్యా జాన్సన్ నాయక్

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 13: గ్రామీణ ప్రాంతంలోని యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ఏమాయికుంట గ్రామంలోని మైదానంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఈగల్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతంలో ఆటలపోటీలు నిర్వహించడంతో యువతల్లో మంచి స్నేహభావాలు పెరుగుతాయన్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుతో పాటు అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మారుతిపటేల్‌డోంగ్రే, నాయకులు జాదవ్ లఖన్ సింగ్, గణేశ్, భీంరావ్ పాల్గొన్నారు.

సిర్సన్న విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

బేల, ఫిబ్రవరి 13 : ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని సిర్సన్న గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ చౌహాన్ మండల అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్సన్న గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో చాలా గ్రామాల ప్రజలకు విద్యుత్ సమస్య తీరుతుందని అన్నారు. గతంలో చిన్నపాటి ఈదురుగాలులు వచ్చిన విద్యుత్ అంతరాయం కలిగేదని ప్రత్యేక సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈలు ప్రభాకర్, హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

బాసర, ఫిబ్రవరి 13 : నిర్మల్ జిల్లా బాసర సరస్వతీ అమ్మవారి ఆలయ హుండీని గురువారం లెక్కించారు. అమ్మవారికి 79 రోజులుగా భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ. 1,08,25,110, మిశ్రమ బంగారం 78గ్రాములు, మిశ్రమ వెండి 4కిలోల 800గ్రాములు, విదేశీ కరెన్సీ 36నోట్లు సమకూరినట్లు ఆలయ ఏఈవో సుదర్శన్‌గౌడ్ తెలిపారు.

మల్లన్న స్వామి రథోత్సవం

ఆలయం చుట్టూ రథాన్ని లాగుతున్న భక్తులు

సోన్, ఫిబ్రవరి 13: నిర్మల్ మండలంలోని ముజ్గి మల్లన్న స్వామికి గురువారం రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం చుట్టూ ఐదుసార్లు భక్తులు రథాన్ని పట్టుకొని ప్రదక్షణలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులను చెల్లించుకున్నారు. నిర్మల్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఇచ్చోడ, ఫిబ్రవరి 13 : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని హెచ్‌పీ పెంట్రోల్ బంకు వద్ద గురువారం రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరికొండ మండలం లచ్చింపూర్(బీ) గ్రామానికి చెందిన సిడాం రోజా స్నేహితుడితో కలిసి ద్విచక్రవాహనంలో ఇచ్చోడలోని హెచ్‌పీ పెట్రోల్ బంకులో పెట్రోల్ పోసుకొని ఇచ్చోడ వైపు వస్తుండగా నిర్మల్ వైపు వెళ్తున్న మరో ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీ కొన్నది. సిడాం రోజా, ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. క్షతగాత్రులను జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంపై ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

కథలాపూర్, ఫిబ్రవరి 13 : జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామ శివారులోని వ్యవసాయబావిలో పడి సాయికుమార్(26) మృతి చెందిన ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన జక్కుల సాయికుమార్(26) కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన మానసతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు. ఐదు రోజుల క్రితం సాయికుమార్ అత్తగారింటికి వచ్చి వెళ్లాడు. అప్పటి నుంచి కనిపించకపోవడంతో ఈ నెల 12న కథలాపూర్ పోలీస్ స్టేషన్‌లో సాయికుమార్ అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం పోసానిపేట గ్రామ శివారులోని వ్యవసాయబావిలో సాయికుమార్ మృతదేహం కనిపించింది. సాయికుమార్ మృతిపై అనుమానాలు ఉన్నాయని మృతుడి తండ్రి జక్కుల మల్లేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన మహిళ అరెస్ట్

ఎదులాపురం, ఫిబ్రవరి 13 : ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మావల ఎస్ఐ విష్ణు వర్ధన్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన గుట్టి స్వరూప ఆదిలాబాద్‌లోని విద్యానగర్‌లో నివాసం ఉంటుంది. రాంనగర్‌కు చెందిన బుయ్యాని సాయి తేజకు వెటర్నరీలో ఉద్యోగం ఇప్పిస్తానని గత సంవత్సరం మార్చి నెలలో రూ.లక్షన్నర డబ్బులు తీసుకుంది. ఉద్యోగం ఇప్పించకపోయేసరికి గత సంవత్సరం జూలై 11వ తేదీన మావల పోలీస్ స్టేషన్‌లో బుయ్యాని సాయి తేజ ఫిర్యాదు చేశాడు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ